సంపుటి 20 సంచిక 83 జూలై 2015

**పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి**



# Vahini

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

the second largest language spoken in India

## విషయ సూచిక


తొలిపలుకు – శ్రీదేవి సోమంచి ..... 3

ప్రెసిడెంట్ నోట్ – శివ పెద్దిభొట్ల ..... 4

### కవితలు

అతిధిదేవో భవ – చావాలి విజయ ..... 5

### శీర్షికలు

వనితా మండలి – రావ్ కొంచాడ ..... 7

### ఆధ్యాత్మికం

పరివర్తన – సుకన్య మూర్తి ఇమ్మడి ..... 9

సుందరకాండమందలి మంత్రతుల్య శ్లోకములు – శ్రీ దివాకర్ల సీతారామశర్మ ..... 11

### కళలు

కూచిపూడి నాట్యం – వెంకట రమణ కరణం C. ..... 15

### లాంగ్వేజ్

సంస్కృతం నేర్చుకుందాం – నాగజ్యోతి లొల్ల ..... 17


### జూలై నెల ప్రత్యేక దినములు

జూలై 02 మాస పూర్ణిమ

జూలై 18 రమదాన్, జగన్నాథ్ రథయాత్ర

జూనలై 31 బ్లూ మూన్

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, శ్రీదేవి సోమంచిని vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 15వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.


Disclaimer: It may be that this magazine uses some feely available content and material from web purely for informative purposes.

# వాహిని

తెలుగు అసోసియేషన్ ఇంక్. సిడ్నీ, మాస పత్రిక
PO Box 1382 Parramatta NSW 2124, Australia

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ పబ్లిషర్ |
|---|---|---|
| శ్రీదేవి సోమంచి | నాగజ్యోతి లొల్ల | శ్రీధర్ ఇమ్మడి |


# తొలిపలుకు

పాఠకులకు శుభాభి వందనములు! శ్రీధర్ ఇమ్మడిగారికి నూతన వెబ్ పబ్లిషర్ గా స్వాగతం! ప్రియ జూలూరు గారికి వీడ్కోలు తెలుపుతూ, వారు 'వాహిని' పాఠకులకు ప్రతినెలా అందడానికి అందించిన సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

అధికమాసం అనగానే ఎన్నో ప్రశ్నలు, అధిక మాసంలో ఇది చేయవచ్చా, చేయకూడదా అని అనుమానాలు. ప్రతీ ఒక్క ఆంగ్ల సంవత్సరంలో చంద్ర మాన నెల, సంభందిత సౌర మాన నెల కన్నా 11 రోజులు ముందుగానే మొదలవుతుంది. అంటే ప్రతి మూడు సంవత్సరాలకి చంద్ర మాన సంభందిత క్యాలెండర్లో 1 నెల లేక ~29 రోజులు ఎక్కువగా వస్తుంది. ఈ నెలనే అధిక మాసంగా పరిగణిస్తారు. ప్రతి 32 నెలలు, 16 రోజులు మరియు 8 ఘడియలకు ఒక మాసం అధికంగా వస్తుందని వశిష్ఠ మహాముని వశిష్ఠ సిద్ధాంతంలో ప్రేర్కొన్నారు

ఈ 2015 సంవత్సరంలో, జూన్ నెల 17 నుండి జూలై నెల 16 వరకు అధిక (ఆషాడ)మాసంగా గమనించ బడుతుంది. అధిక మాసంని పురుషోత్తమ మాసంగాను అనగా విష్ణువునిగాని కృష్ణునిని గాని కొలిచే మాసంగా కూడా ప్రాంతాల వారీగా గమనింప బడుతుంది. ఈ అధిక మాసంలో శ్రీమద్ భగవత్ పురాణము, శ్రీమద్ దేవి భాగవతము, శ్రీ విష్ణు పురాణము వంటి పవిత్ర గ్రంథాల పారాయణం, హోమాలు, ఉపవాసములు, దాన కర్మలు వంటి మంచి కార్యాలను చేపట్టిన ఈ జన్మ మరియు పూర్వ జన్మ పాపలు తొలిగి, పునర్జన్మ చక్రం నుంచి బయట పడగలరని హిందువులు విశ్వసిస్తారు.

కాని ఈ అధిక మాసంలో భూమిపూజ, నూతనగృహ ప్రవేశాలు, పెళ్ళిళ్ళు, షష్ఠి పూర్తి మహోత్సవం, తలనీలాలు అర్పించడం, ఉపనయనం, చౌళ కర్మల వంటివి వీలైతే చేయకూడదని, కాని శ్రీమంతం, అన్నప్రాసన, నామ కారణం వంటి కార్యక్రమాలు, అంటే అధిక మాసం కంటే ముందుగా మొదలైన పనులు, చేయవచ్చని హిందువులు విశ్వసిస్తారు.

ఈ 2015 జూలై నెలకు మరియొక్క విశిష్ఠత ఉంది. ప్రతి 29.5 రోజులకి పౌర్ణమి అనగా 'ఫుల్ మూన్' రావడం మనకి తెలిసిన విషయమే. మరి ఒకే నెలలో రెండుపౌర్ణిమలు రావడం అరుదుగా జరుగుతుంది. అది జరిగినప్పుడు ఒక పౌర్ణమిని మాసపౌర్ణమి గాను, రెండవ పౌర్ణమిని 'అధిక' లేదా 'బ్లూ మూన్' గాను వ్యవహరిస్తారు. అనగా ప్రతి 2~3 సంవత్సరాలకి సాధారణంగా వచ్చే12 పౌర్ణమిలు కాక 13 పౌర్ణమిలు వచ్చును. ఈ జూలై నెలలో 31వ తారీఖున వచ్చే పౌర్ణమి "బ్లూ మూన్".

-- **శ్రీదేవి సోమంచి**

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: శివ శంకర్ పెద్దిభొట్ల
0430 190 012


వైస్ ప్రెసిడెంట్: శ్రీనివసరావు కుచి 0413 362 797


సెక్రెటరీ: ప్రాణ్ జూలూరు
0424 168 319


ట్రేసరర్: కృష్ణమూర్తి తూప్రాన్
0422 343 189


శ్రీనివాస్ పిల్లమర్రి
కమిటీ మెంబర్ - 0410 756


రాంబాబు మట్టా
కమిటీ మెంబర్ - 0435 398


నాగేశ్వరరావు గుర్రం
కమిటీ మెంబర్ - 04 25 213

### సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి - 0430 002 130


వాహిని ఎడిటర్: శ్రీదేవి సోమంచి – 0413 334 849


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్ మల్లిక్ రాచకొండ- 0402 169


వనిత మండలి కోఆర్డినేటర్: శోభ పెన్నలకంటి 8901 3636


వెబ్ మాస్టర్ శ్రీధర్
0400 031 046


### UIA మెంబర్స్


గోపాలకృష్ణ గటిగంటి


హేమంత్ గంగు

### ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ


మూర్తి పోతుకూచి


శ్రీనాథ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు



# PRESIDENT NOTE

Dear Respected Telugu Community Member,

Firstly, my big thank you to every Telugu community member in making Cancer Council, Australia fund raising event a grand success!

Vanitha Mandali, a wing of Telugu Association Inc., Sydney conducted the fund raising event "The Biggest Morning Tea" in a more fun way as a cultural event on 13th Jun evening at Ermington Community Centre, Ermington. It was a very well organised event with lot of cultural activities. During the event, Vanitha Mandali members served a delicious three course dinner.

I specially thank Mrs.Shoba Vennelakanti of Vanitha Mandali for organising the event and Mrs.Sridevi Somanchi for registering the biggest morning tea with Cancer Council, Australia.

Mr.Tefere Abibi from Cancer Council, Australia has given the inaugural speech. He explained how the funds will be utilised by Cancer Council, Australia for the cancer cause.
Telugu Association Inc., Sydney had taken care of all the event expenses and every dollar donated went to the Cancer Council. STA proud to say that we have raised around $2500/- for the Cancer Council.

Telugu Association Inc. with the help of Vanitha Mandali will be conducting this event every year in the month of May/Jun. This will be part of the STA calendar event.

It is very regretful to say that the present EC committee will be completing their tenure soon. In the coming month or so as we are completing the 2014-15 financial year, we will be announcing the Annual General Body meeting date.

Thank you all!

Sincerely,
Siva Sankar Peddibhotla
President - Telugu Association Inc. Sydney
E: President@sydneytelugu.org
M: 0430190012

# అతిథిదేవో భవ!

*రచన : **చావలి విజయ***

అతిథిని దేవునిగా భావించుచు చక్కని వంటలు చేసి తెలుగు వారు ఆదరింతురు. ఈ భావన పై నేను వ్రాసిన పద్యములు.

ఆటవెలది: తెలుగు వారి గూర్చి తెలుపరె నచ్చిన
వివిధ పిండి వంటలున్న విందు
అతిథి నాదరింతురనువుగ సౌఖ్యమున్
కలుగ చేయరె మమకారమునను.

ఉత్పలమాల: కోల గు పుల్ల మామిడిని కోయగ ఉప్పును ఆవఘాటుతో
వాలుగ కారమున్ కలిపి వంతుగ నువ్వుల నూనెలో మరిన్
వెల్లియు చేర్చగా, కనుల వేడుక యెర్రని ఆవకాయదే
నాలుక ఊటలురుగద నాకము కన్పడ  నాకి చూడగన్.

ఉత్పలమాల: కాంతయు ప్రీతిగా రుచులు కాంతుని మెప్పుకు చేయగన్ అదే
యెంతయొ ప్రేమయున్ కలుగ,వేచెను  మిర్చిని గోంగురాకులన్
మెంతులు యింగువన్ కలిపి మెత్తగ పచ్చడి నూరగన్
వింతగ జిహ్వకున్ తెలిసె వెన్నను జోడవ నాకమే యిలన్.

❖





# DISCOVER INDIA - QUIZ 2015

*A journey towards Indian culture & traditions*

**Jet Australia Foundation Sydney invites**

**Registrations from kids aged between 6 - 16 years to participate in Discover India – Quiz 2015 on Indian Culture, Heritage and Traditions to WIN fabulous prizes.**

**FREE to participate**




**Support material will be provided**

**Kids aged 6-16 y are eligible to participate**

**Total $1500 prize money to give**

**Register at http://www.jaf.org.au before 21/6/2015**

**Dates: 12th July 2015 – Quiz Session 1 @ Castle Hill Show grounds**
**26th July 2015 – Final Session**


**For further information on quiz please contact one of our Prajna coordinators:**

**Purna: 0406 778 908 | Satish: 0426 692 298 | Kuber 0430 475 379**

**Aruna: 0411 797 656 | Vasu: 0404 411 370 | Murali: 0423 930 305**

**Web: www.jaf.org.au | Email: sydneyPrajna@gmail.com**

**Facebook: https://www.facebook.com/prajnasydney**

**JET AUSTRALIA FOUDATION - ABN 34 131 403 766**


PRAJNA

*JOYOUS VOYAGE THROUGH KNOWLEDGE*

# వనితా మండలి సిడ్నీ తెలుగు అసోసియేషన్

**- రావ్ కొంచాడ**

మన తెలుగువారు ఆస్ట్రేలియా వచ్చి ఏభై ఏళ్లకు పైబడిందిచాలామందికి వయసు పైబడి ఉద్యోగ విరమణ చేసి మనవళ్ళతో కాలం . గడిపే కాలం వచ్చింది. కాలగమనంలో వయసుతోబాటు కొంత మంది కాన్సెర్ వ్యాధి బారిన పడడం కూడా జరిగింది. అయితే ఈ ల్ సంప్రక్రియ అసాధారణమేమీ కాదు. కాన్సెర్ కౌన్సిస్థ గణాంకాల ప్రకారం ప్రస్తుతం 60 ఏళ్ల పైబడిన వారు కాన్సెర్ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువగా వుంటుందికొన్ని సంతతుల్లో వంశపారంపర్యంగానూ ., వాతావరణ పరిస్థితుల ప్రభావంగానూ ఇంకా ఎన్నో ఇతర కారణాల వలన ఈ వ్యాధి రావడం జరుగుతుంది.కారు దీనికి మనవారు కూడా అనర్హులు .




కాన్సెర్ వ్యాధి బారి నుండి ప్రతీ ఏట కొన్ని వేల మంది చనిపోతున్న సంగతి క్రొత్తేమి కాదుగణాంకాలు చూసుకుంటే గత పది . పదిహేనేళ్ళుగా ప్రతీ ఏట షుమారు40 వేల మందికి పైగా ప్రజలు చనిపోతున్నారన్నది నిర్వివాదాంసం ఆస్ట్రేలియాలో .2014 లో 128,290 (72,110 పురుషులు, 56,180 పురుషులు .మంది కాన్సెర్ వ్యాధి తో బాధపడుతున్నవారిగా నిర్ధారించబడ్డారు (2020 లో ఈ సంఖ్య 149,990 కి పెరగనున్నదిలింగ భేదాలు లేకుండా స్త్రీలు మరియు పురుషులు కూడా ఈ కాన్సెర్ వ్యాధిని పడడం . పరిశసహజమే. రాష్ట్ర విభాగాలతో కలిసి కాన్సెర్ కౌన్సిల్ సంస్థ చేస్తున్నోధనా ఫలితాల మూలంగా గత 30 ఏళ్లుగా చూసుకుంటే వ్యాధిగ్రస్తులు ఎక్కువైనా దీనిమూలంగా చనిపోతున్న వారి సంఖ్య బాగా తగ్గిందనే చెప్పాలిఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతీ సంవత్సరం . డుతోంద ఈ మొత్తం ఆరోగ్య శాఖ కాన్సెర్ వ్యాధి నుండి బాధ పడే వారికోసం షుమారు నాలుగున్నర బిలియన్ డాలర్ల డబ్బు ఖర్చు పె (అంచనాలలో (బడ్జెట్6.9 శాతం.

ఈ పరిశోధనా రంగానికి తోటి పౌరులుగా మానవతా దృష్టితో మేము సైతం చేయూతనిస్తామని సిడ్నీ తెలుగు అసోసియేషన్ వనితా మండలి గత శనివారం 13 వ తేదీన సిడ్నీ లోని ఎర్మింగ్టన్ లో ఒక ఫండ్ రైజింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారుఈ కార్యక్రమానికి . పిల్లలు పెద్దలు ఇంకా ఎంతోమంది సిడ్నీ తెలుగు అసోసియేషన్ ప్రముఖులు విచ్చేసి ఈ మహమ్మారి బారిన పడిన వారి గాధలు పంచుకోవడమే కాకుండా ఈ కార్యక్రమం ప్రతీ ఏట తెలుగు అసోసియేషన్ నిర్వహించాలని ప్రతిన బూనారు. ఈ కార్యక్రమంలో తెలుగు

సంప్రదాయపు విలువలున్న నృత్యాలు, పాటలు, తెలుగు భాషా మరియు సంస్కృతులపై క్విజ్ నిర్వహించడం జరిగిందితెలుగు . సంఘు సభ్యులందరికీ ప్రవేశం ఉచితం. విందు భోజనం నుండి వసూలైన సొమ్మంతా షుమారు2500 డాలర్లు కాన్సెర్ కౌన్సిల్ కి అందజేయడం జరిగింది తెలుగు హాలు మరియు ఇతర నిర్వహణ ఖర్చులు సిడ్నీ .అసోసియేషన్ భరించింది.

“దశ కొద్దీ పురుషుడు దానం కొద్దీ బిడ్డలన్న” చందంగా స్థానిక సంస్థలకు సాయం చేయడం ఒక ఎత్తైతే మన తరువాతి తరానికి దానం అనేది మన భారతీయ సంస్కృతిలో భాగమన్న సందేశాన్ని పిల్లలకు తెలియజేయడం ఈ కార్యక్రమం ద్వారా సాధించారు.
కార్యక్రమంలో కాన్సెర్ కౌన్సిల్ నుండి ముఖ్య అతిధిగా శ్రీ తఫేరి అబిబి గారు రావడం ప్రత్యేకంశ్రీ అబిబి గారు మాట్లాడుతూ . వనితామండలి నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో శ్లాఘనీయమనీ ముందు ముందు ఇటువంటి సహాయం కాన్సెర్ పరిశోధనా .రంగానికి ఎంతో తోడ్పడుతుందని ప్రశంసించారు











అమెరికా వాస్తవ్యులు శ్రీ డొక్కా ఫణి గారు నిర్మించిన “పల్లవి” తెలుగు చిత్రాన్ని ఈ కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించాలని అనుకున్నారు అయితే అమెరికా నుండి .DVD సరైన కాలానికి రాణి కారణంగా ఈ ప్రదర్శన జరగలేదుఈ చిత్రానికి శ్రీ ఎస్పీ . యు శ్రీ మాధవపెద్ది సురేష్బాలసుబ్రహ్మణ్యం గారు మరిగారు ఉచితంగా పాటలు పాడడం మరియు సంగీత కూర్పును సమకూర్చారు.
ఈ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించడానికి వనితామండలి సమన్వయకర్త శ్రీమతి శోభ వెన్నెలకంటి గారు మరియు వారి బృందం ఎంతో కృషి చేసారని తెలుగు సంఘం అధ్యక్షులు శ్రీ శివ శంకర్ పెద్దిభొట్ల గారు చెప్పారువాచస్ .పతులుగా శ్రీ భాస్కర్ మలపాక మరియు మాధవి ముదునూరు గార్లు ఆద్యంతమూ ప్రేక్షకుల్ని రసపట్టులో వుంచి సమయస్ఫూర్తితో కార్యక్రమాన్ని నిర్వహించారు.

❖

# <u>పరివర్తన</u>

## (మూలం : సత్య సాయిబాబా ఉపన్యాసములు)

*సేకరణ : సుకన్య మూర్తి ఇమ్మడి*

హరిదాసు అనే సాధువు శిష్యులతో కలసి ఒక కుటీరములో నివసిస్తూ చుట్టు ప్రక్కల గ్రామప్రజలకు ధర్మభోధనలు చేస్తూ అందరి మనసు చూరగొన్నాడు. ఈ సాధుపుంగవుని వద్ద ఒక బలిష్టమైన గుఱ్ఱము ఉన్నది. ఈ హరిదాసు ఆ గుఱ్ఱము మీద సవారీ చేస్తూ దగ్గరలో ఉన్న గ్రామాలకు వెళ్లి వస్తూ ఉండేన్నాడు. అది గమనించిఒక పేరు మోసిన గజదొంగకు ఈ సాధువు దగ్గర ఉన్న గుఱ్ఱాన్ని దొంగిలించాలని దుర్బుద్ధి పుట్టునిది. ఒక సారి హరిదాసు తన గుఱ్ఱమెక్కి అడవి మార్గాన ప్రయాణిస్తున్నాడు. దారిలో ఒక బీదవాడైన పండు ముసలి వాడు ఎదురైనాడు. ఆ ముసలివాడు సాధువుతో " బాబూ ! నేను చాలా అలసి పోయి ఉన్నాను. ఎండ తీవ్రతకు నడవ లేక పోతున్నాను. కొంచ దూరాన ఒక సత్రము ఉన్నది. నన్ను నీతో నీ గుఱ్ఱము మీద అక్కడకు చేర్చితే ధన్యుడను.. నీకు ఋణ పది ఉంటాను. నీ పేరు మర్చిపోలేను." అని ప్రాధేయపడినాడు.

ఈ సాధువునకు ఆ ముసలివాని మీద జాలి కలిగినది. "తప్పక నీకు సహాయము చేస్తాను. నీవు గుఱ్ఱము పైన కూర్చోనుము " అని తాను దిగి గుఱ్ఱపు కళ్లెమునను అతని చేతికి ఇచ్చి సాధువు ప్రక్కనే నడుస్తూ ఉన్నాడు. కొంఢ దూరము సాగినాక ఈ ముసలి వాడు సాధువుని వదిలించుకొని గుఱ్ఱాన్ని దవుడు తీయించాడు. సాధువు గుఱ్ఱాన్ని అనుసరించలేక కేకలు పెట్టినాడు. కాని ప్రయోజనము లేకపోయను. నిరాశచెంది వెనుతిరిగి తన కుటీరమునకు పోయెను. మరుసటి దినమున సాధువు ఒక వృక్షము క్రింద కూర్చొని ఉన్నాడు. ఎదురుగా గుఱ్ఱము మీద నిండిదిగి ఒక వ్యక్తి సాధవును పలకరించినాడు. "నేను నీ గుఱ్ఱాన్ని దొంగిలించడానికి అలా ముసలి వేషం వేసుకొని వచ్చాను. నిన్ను మోసగించి నీ గుఱ్ఱాన్ని తీసుకు పోయాను చూసావా ! నీకు కోపం రాలేదా" అని అన్నాడు. అప్పుడు సాధువు దొంగతో ఇలా అన్నాడు. "బాబూ! నా గుఱ్ఱాన్ని నీవు తస్కరించినా ఫరవాలేదు. ఈ విషయం ఎవరికీ తెలియనీయవద్దు దయచేసి" అని సాధువు అన్నాడు. అప్పుడు దొంగ "చెప్పినందున నీ పరువు భంగమవుతుందా " అని అన్నాడు. " అది కాదు బాబూ! ఈ ప్రపంచంలో అసలైన ముసలి వాళ్ళని, బీద వాళ్ళని ప్రజలు నమ్మరు. అసలైన ముసలి వాళ్ళకు చాలా అన్యాయము జరుగును, నీ చర్య వల్ల. వారిని ఎవరూ విశ్వసించరు. అందువలన నా గుఱ్ఱాన్ని సంతోషముగా తీసుకొని వెళ్లి ఈ విషయము ఎవరికీ చెప్పకు " అన్నాడు. అది విన్న దొంగ తను చేసిన మోసానికి తానూ సిగ్గుపడి తపశ్చాత్తాపముతో గుఱ్ఱాన్ని తిరిగి ఇచ్చి సాధువుని అతని యొక్క గొప్ప మనుసుని మెచ్చుకొని తన మనసుని మార్చుకొని పరివర్తన చెంది ఎన్నడూ మోసానికి పాటు పడకుండా నీతి మార్గాన బ్రతకదలిచాడు. ఆ విధంగా దొంగలో పరివర్తన ఏర్పడినది..

❖







తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని , తెలుగు వాణి లో పాల్గునుడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org మీద గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 9:00AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినచ్చును.

# సుందరకాండమందలి మంత్రతుల్య శ్లోకములు

*రచన : శ్రీ దివాకర్ల సీతారామశర్మ*

సప్తకాండమండితమైన శ్రీమద్వాల్మీకి రామాయణమున ఐదవది సుందరకాండము. ఇందు రామాయణమహామాలరత్నమని చెప్పబడు హనుమంతుని తేజోబలపరాక్రమాదులు వర్ణింపబడినవి. హనుమంతుడు శివాంశ సంభూతుడు. సుభగ సుందరుడు. హనుమంతుడు సముద్రమును దాటి లంకను ప్రవేశించి సీతాదేవిని దర్శించి రాక్షససంహారము గావించి, లంకను దహించి సీతాదేవి క్షేమవార్తను శ్రీరామచంద్రుని కెరిగించుటయే సుందరకాండయందలి ఇతివృత్తము. ఇందు ఆద్యంతము హనుమంతుని గుణగణములు అత్యంత నిపుణముగా వర్ణింపబడినవి.

వాల్మీకి గాయత్రీమంత్రమునందలి 24 బీజాక్షరములను గ్రహించి ఒక్కొక్క అక్షరమునకు ఒక్కక్క వేయి శ్లోకముల చొప్పున రామాయణమున 24,000 వేల శ్లోకములను రచించెను. సుందరకాండములో స, ధ, మ యను మూడు బీజాక్షరములు వచ్చునట్లు ఈ క్రింది మూడు శ్లోకములు రచింపబడినవి.

1. <u>స</u>నిర్జిత్యపురీం శ్రేష్ఠాం లంకాంతాం కామరూపిణీమ్ ..
2. <u>ధ</u>న్యాదేవాస్సగంధర్వా స్సిద్ధాశ్చ పరమర్షయః ..
3. <u>మం</u>గళాభిముఖీ తస్యసాత దానీన్మహాకపేః ..

పై 3 శ్లోక పాదముల మొదటనున్న స, ధ, మ అను మూడు అక్షరములును గాయత్రీ మహామంత్రమునందలి 'భర్గోదేవ<u>స్యధీమ</u>హి' అను పాదమునందలి 5 ,6,7 వర్ణములని గమనింపవలెను.

సుందరకాండమున సుందరము కానిదేదియూలేదు. అది ఆద్యంతసుందరము.

" సుందరే సుందరో రామః
సుందరే సుందరీ కథా
సుందరే సుందరీ సీతా
సుందరే సుందరం వనమ్
సుందరే సుందరం కావ్యం
సుందరే సుందరః కపిః
సుందరే సుందరం మంత్రం
సుందరే కిం న సుందరమ్"

ఒక్క సుందరకాండమును పారాయణ చేసినను శ్రీమద్రామాయణమునంతను పఠించిన ఫలము సమకూరునని పెద్దలు చెప్పుదురు. సుందరకాండ కథతో పాటు అంతకు ముందును తరువాతను జరిగిన రామాయణ కథ అంతయూ ఇందు సూచింప బడినది. 31-34 సర్గములందు హనుమంతుడు తాను సముద్రలంఘనముచేసి లంకనుచేరి సీతాదేవిని చూచువరకుగల రామాయణ కథనంతను ఎరిగించును. యుద్ధకాండ కథాసూచన కూడా ఇందుకలదు. అందువలన సుందరకాండను సంక్షిప్త రామాయణమని చెప్పవచ్చును.

సుందరకాండము నందలి మంత్రతుల్యమైన కొన్ని శ్లోకములు ఈ క్రింద నుదాహరింపబడినవి. వాటిని నిత్యమూ పారాయణ చేసి హనుమత్కృపను పొందవచ్చును.

మనోజవం మారుతతుల్య వేగం
జితేంద్రియం బుద్ధి మతాం వరిష్ఠం |
వాతాత్మజం వానర యూధ ముఖ్యం
శ్రీరామ దూతం మనసాస్మరామి ||

1. తతో రావణ నీతాయః సీతాయాః శత్రు కర్శనః |
ఇయేషపద మన్వేష్టుం చారాణా చరితే పథి || (1-1)

తా : తరువాత శత్రువులను కృశింపజేయగల హనుమ రావణునిచే తీసికొనిపోబడిన సీతాదేవి యొక్క స్థానమును అన్వేషించుటకు దేవగాయకులగు చారణులు సంచరించు ఆకాశమార్గమున వెళ్ళవలెనని సంకల్పించెను.

**తత్వ సంబంధ విషయములు :**

ఈ శ్లోకములో గాయత్రీ మంత్రములోని 12వ అక్షరమైన 'వ' కలదు. ఈ శ్లోకములో రహస్యమైన అర్థము నిక్షిప్తమైయున్నది. భగవదనుజ్ఞనుపొంది, భగవద్దత్తమైన అంగుళీయకమును పొందిన తరువాత భగవంతునినుండి వేరుచేయబడిన జీవుని అన్వేషించుటకు ఆచార్యుడు సంకల్పించెనని ఆచార్య స్వరూపమందు సూచితమైనది. హనుమంతునకి 'శత్రు కర్శనః' అను పదము ఇందు ప్రయోగింపబడినది. శత్రువులను కృశింపచేయువాడు హనుమ. హనుమ సీతమ్మను హింసించు రావణాదులగు రాక్షసులను కృశింపచేయజాలినాడు. ఆచార్యుడు కూడా శత్రుకర్శనుడు కావలెను. భాగవత్ప్రాప్తికి ప్రతిబంధకమగు శత్రువు- కామము ఒక్కటియే! ఆ కామమును జయింప గలిగిన వాడే గురువు.

'పద' మనగా చోటు లేక గురుతు. హనుమ సీతమ్మ ఉండెడు చోటును వెతకవలనని సంకల్పించెను.
'సీతా' అను పదము జీవుని సూచించును.
'ఇయేష' అనగా సంకల్పించెనని అర్థము.
గురువుయొక్క సంకల్పమే శిష్యునికి రక్షయని సూచించుటకు ఈ పదము ప్రయోగింపబడినది.
భగవత్సంకల్పముకంటే ఆచార్య సంకల్పమే మనలను రక్షింపజాలినది.

హనుమ చారణులు సంచరించు ఆకాశమార్గమున వెళ్ళవలెనని సంకల్పించెను. ఆచార్యుడుకూడా చారణులు నడిచిన మార్గమునే నడువవలెను. చారణులు అనగా పూర్వపు ఋషులు, ఆచార్యులు మొదలైన వారు. శాస్త్ర జ్ఞానమున్నను పెద్దల యొక్క నడువడియే అనుసరింపదగినది. మరియూ ఆకాశమున వెళ్లుటయనగా సతత బ్రహ్మనిష్ఠ కలిగియుండుట. ఆకాశమనగా పరబ్రహ్మము.
ఇట్లు ఈ శ్లోకములో జీవుని తరింప జేయగల గురువు యొక్క స్వరూపము తెలియ జేయబడినది.

2. నమోస్తు రామాయ సలక్ష్మణాయ
దేవ్యైచ తస్మై జనకాత్మజాయై
నమోస్తు రుద్రేంద్ర యమానిలేభ్యో
నమోస్తు చంద్రార్క మరుద్గణేభ్యః (13-59)

తా : హనుమ అశోకవనమునన్వేషించుటకు సిద్ధపడి లేచి పై విధముగా ప్రార్థించెను.
లక్ష్మణునితో కూడియున్న రామచంద్రునకు నమస్కారము. దేవియగు ఆ జనకాత్మజకు నమస్కారము. రుద్ర, ఇంద్ర, యమ వాయు దేవతలకు నమస్కారము. చంద్ర, సూర్య, మరుద్గణములకు నమస్కారము.

**తత్వ సంబంధ విషయములు :**

వెనుక మహేంద్ర పర్వతమునుండి బయలుదేరినపుడు హనుమ నమస్కారము చేసి బయలుదేరెను. అప్పుడు సూర్యునకు, ఇంద్రునకు, బ్రహ్మకు, వాయువునకు మాత్రమే నమస్కరించెను. కాని ఇప్పుడు రామునకు, లక్ష్మణునకు, సీతకు ముందు నమస్కరించి తరువాత ఇతర దేవతలకు కూడా నమస్కరించెను.

భగవదనుగ్రహము, భగవద్భక్తుల అనుగ్రహము, దేవి అనుగ్రహము కలిగిననాడు కానీ ఆత్మదర్శనము, తద్వారా భగవద్దర్శనము లభింపవు.

వెనుక నమస్కారము చేసినపుడు 'నమ' శబ్దమును వాచ్యముగా ప్రయోగించలేదు. ఈ శ్లోకములో 3 సార్లు 'నమ' శబ్దమును ప్రయోగించెను.

**నమః :** *మః - నాది, న - కాదు*

ఈ అన్వేషించుటలో నేను కర్తనుకాను. నేను వారి కృపతో మాత్రమే ఏ పనినైననూ చేయగల శక్తుడనగుదును అని భావన మనోవాక్కాయములచే ప్రదర్శించి భగవంతుని శరణాగతివేడెను. అపుడు కాని సీతమ్మ దర్శనము లభించలేదు.

3. త్వమస్మిన్ కార్యనిర్యోగే ప్రమాణం హరిసత్తమ
రాఘవస్త్వత్సమారంభాత్ మయి యత్న పరోభవేత్ (38-66)

తా : ఆంజనేయ ! వానరోత్తమ! ఈ కార్యము సమకూర్చుటలో నీవే వ్యవస్థాపకుడవు. రాముడు నీ ప్రేరణ వలన నా విషయమున ప్రయత్నము చేయువాడగుగాక!

**తత్వ సంబంధ విషయములు :**

ఈ శ్లోకము ఒక మంత్రము. దీనిని హనుమనుద్దేశించి చదివిన రామనుగ్రహము లభించును. శూరుడగు రామునితో మరల మరల ఈ మాటను చెప్పుము. దశరథాత్మజా! నెలరోజులు మాత్రమే బ్రతికెదను. తరువాత జీవింపను. నేను చెప్పుదనది సత్యము. రావణునిచే బంధింపబడిన నన్ను పూర్వము ఇంద్రునికి వృత్ర వధచే పాపము సంక్రమించినపుడు అతనిని వీడి పాతాళములో దాగిన శ్రీని, మహావిష్ణువు పాతాళమునుండి తెచ్చి రక్షించినట్లు రక్షింపుమని చెప్పుము. ఇట్లు చెప్పి వస్త్రములో దాచియుంచిన దివ్యమగు చూడామణిని తీసి రామునికొసంగుమని సీత హనుమంతునకి ఇచ్చెను. వీరుడగు హనుమ ఉత్తమమగు ఆ మణిని వేలుకి పెట్టుకొనెను.

4. జయత్యతి బలో రామో లక్ష్మనశ్చ మహాబలః
రాజా జయతి సుగ్రీవో రాఘవేణాభిపాలితః
దాసోహం కోసలేన్ద్రస్య రామస్యాక్లిష్ట కర్మణః
హనుమాన్ శత్రు సైన్యానం నిహంతా మారుతాత్మజః
నరావణ సహస్రంమే యుద్ధే ప్రతిబలంభవేత్
శిలాభిస్తు ప్రహరతః పాదపైశ్చ సహస్రశః
అర్ధయిత్వా పురీం లంకాం అభివాద్యచ మైథిలీం
సమృద్ధార్థో గమిష్యామి మిషతాం సర్వరక్షసాం (42-33,34,35,36)

తా : అధిక బలుడగు రాముడు, మహాబలుడగు లక్ష్మణుడు అతిశయముతో వర్ధిల్లుచున్నారు. రామునిచే రక్షింపబడిన సుగ్రీవుడు జయము కలిగి ఒప్పుచున్నాడు. నేను ఎట్టి కార్యమునందును క్లేశమునొందని వాడును, కోసలేంద్రుడగు రాముని దాసుడను. శత్రు సైన్యములను చంపు వాడను. వాయువు పుత్రుడను. వేయి మంది రావణులు వచ్చినను యుద్ధములో నన్ను ఎదిరించి నిలవలేరు.

శిలలరాళ్ళుతో, వృక్షములతో మాత్రమే నేను కొట్టెదను. లంకాపురిని మర్దించి, మైథిలికి నమస్కరించి, సాధింప వలసిన కార్యమును సాధించి రాక్షసులందరూ చూచుచుండగా వెళ్ళెదను.

**తత్వ సంబంధ విషయములు :**

హనుమ రాక్షస విజయమునకుపయోగించు 'జయ' మంత్రము. దీనిని చదువుకొన్నచో మనకు కూడా విరోధులు తొలగి విజయమును పొందుదుము. ఇంతవరకు హనుమ ఎచ్చటను తనను దాసునిగా పేర్కొనలేదు. సుగ్రీవ సచివుడు, రామదూతయనియే చెప్పుచుండెను.

సర్వ శక్తి మతియగు సీత రామునికే చెందినదై ఉండుట చూచి అట్టి శేషత్వమే ఆత్మ స్వరూపమని హనుమ గుర్తించెను. అందుచే తనను రామదాసునిగా పేర్కొనెను. ఇట తాను చేయు సర్వ వ్యాపారములు రాముడే తన ద్వారా చేయించుచున్నాడని దాని వలన కలుగు అతిశయమాతనిదే యని భావించును. అట్లు భావించి రాక్షసులని జయించును.

ఇప్పుడు హనుమ చేయునది విరోధి నిరశనము. శత్రువులను చంపుట, దానిని చేయువాడు తాను కాదనియూ, దాని వలన కలుగు ప్రీతియూ తనది కాదనియూ హనుమంతుడు భావించుచుండెను. అట్లు భావించుచూ కర్మ చేయుచుండెను. ఇదియే మనము అలవరుచుకొనవలసిన విజయ మంత్రము.

**మనోవైక్లబ్య నివారణ మంత్రము :**

సంజీవ పర్వతోద్ధారా మనో దుఃఖ నివారాయ |
ప్రసీద మహాబాహో త్రాయస్వ హరి సత్తమ ||

❖

ఓం గురుభ్యో నమః

# కూచిపూడి నాట్యము

*రచన: వెంకట రమణ కరణం C*

M.A (Dance) ఫౌండర్ డైరెక్టర్ Mayura Academy

మన ఈ కూచిపుడి నాట్య సంపదను అభివృద్ధి చేయుటకు శ్రీ సిద్దేంద్రయోగివలె ఎందరో మహానుభావులు తమ జీవితాలను నైవేద్యమొనర్చినారు. శ్రీ సిద్దేంద్రయోగి ' భామకాలాపం' కూచిపూడికొక మహోదయము. అంతే కాక ఈ కలాపము ఆంధ్ర యక్షగాన వజ్యయానికి మౌళిక. కూచిపూడి నాట్య సరస్వతికొక మణిమాలిక.

సిద్దేంద్రుని తరువాత కూచిపూడి నృత్యాన్ని బహుళ ప్రచారం చేసిన ఘనత "కూచిపూడి యక్షగాన పితామహులు" శ్రీ చింత వెంకట రామయ్యగారు, నాట్యకళానిధులు శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి గారు, "లయబ్రహ్మ" "కలియుగ సత్యభామ" శ్రీ వెంపటి వెంకట నారాయణ శాస్త్రి గార్లకు దక్కినది. ఈ ముగ్గురు మూడు మార్గముల ద్వార కూచిపూడి నృత్యాన్ని ప్రచారం చేసి ఈ కళకు అజరామరత్వాన్ని కల్గించారు.

శ్రీ చింత వెంకట్రామయ్యగారు యక్షగానములను రూపకల్పన చేసి నాట్యధర్మిని, లోకధర్మిని, ప్రయోగించి ప్రచారం చేసి కూచిపూడి యక్షగాన పితామహులైనారు. శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రిగారు వ్యస్త నృత్యంశములను నాట్యశాస్త్ర అభినయదర్పణములకు లక్ష్యములగా చేసి ఒక ఉన్నతమైన ప్రామాణికతను సంతరింప చేసారు. కూచిపూడి నృత్యం కేవలం పురుషులకు పరిమితం కారాదని భావించి స్త్రీలకు నేర్పి వారిచే నృత్య ప్రదర్శనలు చేయించి ప్రచారం చేసారు.

శ్రీ వెంపటి వెంకట నారాయణ శాస్త్రిగారు సిద్దేంద్రుని భామాకలాపాన్ని బహు విధములుగా ప్రదర్శించి ప్రచారం చేసి ప్రసిద్ధిగాంచారు. వీరు సత్యభామ పాత్రధారిగా ఆంధ్ర దేశము నందు ప్రదర్శనలు ఇచ్చి ఆబాల గోపాలమునకు ఆనందమును అందించినట్టి మహానటుడు నాట్యాచార్యుడు. వీరు విప్రలంభ శృంగారాభినయమును సహజ సిద్ధంగా ప్రదర్శించేవారు. శ్రీ శాస్త్రి గారి భోధనామార్గము శిష్యుని మనస్తత్వమును అనుసరించియుండెడిది. కూచిపూడి నాట్య కళకు అపార ప్రచారము చేసిన ఘనత శ్రీ శాస్త్రి గారికి దక్కినది. అందువలనే నేటి కూచిపూడి కళాకారులందరూ ఈ ముగ్గురిని కూచిపూడి నృత్యానికీ "మూర్తీత్రయంగ" భావించి అంజలి ఘటిస్తారు.

"ఏ దేశ చరిత్ర చుసినా ఏమున్నది గర్వ కారణం,
నరజాతి చరిత్ర సమాప్తం పర పీడన పరాయణత్వం" .... శ్రీ శ్రీ ......గారు అన్నట్లుగా ...

భారతదేశ చరిత్రపుటల్లో పరపీడనం స్థానం చేసుకొనినది. మన సంస్కృతిని, మన కవులకు, మన గాయకులకు, మన శిల్పులకు, మన చరిత్ర కారులకు , మన నాట్యాచారులకు మన సంఘంలో సమున్నత స్థానమిచ్చి సముదాయించి పోషింపబడాలి, లేనిచో మా తాతలు నేతులు త్రాగారు మా మూతులు వాసన చూడండి అన్నట్లుగా....ఒకప్పుటి మా సంస్కృతి చాల గొప్పగా వుండేది అని చరిత్ర చెప్పుకోవలసి వస్తుంది.

(సమాప్తం)

❖

# తెలుగు బడికి ఆహ్వానం

## Welcome to Telugu School

మీ పిల్లలకు తెలుగు నేర్చుకునే అవకాశం అందించండి.

"తెలుగు నేర్పుదాం, తెలుగు మాట్లాడదాం."

### What is taught?

Course Curriculum is based on the "*outcomes based*" Model Program developed by The Association of Illawarra Community Languages Schools Inc. (AICLS).

### AIMS of Model Program

To foster in Telugu children enjoyment and appreciation of their cultural heritage and to maintain, enhance and develop their Telugu language skills.

### What is unique?

Course material is "custom developed" in Sydney to meet specific needs of local children. It includes vachakamulu (వాచకములు), workbooks, posters, games and more!

తెలుగు వాచకాలు ప్రత్యేకంగా ఆస్ట్రేలియా తెలుగు పిల్లలకు వ్రాయబడ్డాయి!

## Term 2 classes started


**Contact:**

Mallikarjuna Rao Rachakonda
Coordinator, Telugu Schools
Telugu Association Inc., Sydney
P: 02 8819 2990; M: 0402 169 963
E: mallikr007@gmail.com


**School locations:**

Eastwood Public School (Sun 10:30am to 12:30pm)
Rowe Street, Eastwood

Holsworthy Public School(Fri 5:15pm to 7:15pm)
36 Infantry Parade, Holsworthy

Kripasindhu Sai Sansthan (Sun 4:30pm-5:30pm)
47/5 Gladstone Road, Castle Hill

*Telugu School terms coincide with NSW school terms.*



# <u>సంస్కృతం నేర్చుకుందాం</u>

## ఆభరణాలు

*సేకరణ : నాగజ్యోతి లొల్ల*

| |
|---|
| **हस्तस्य भूषणं दानं सत्यं कण्ठस्य भूषणं।**<br>**hastasya bh ūṣaṇaṁ dānaṁ satyaṁ kaṇṭhasya bhūṣaṇam \|**<br>**श्रोत्रस्य भूषणं शास्त्रं भूषणैः किं प्रयोजनम्।।**<br>**śrotrasya bhūṣaṇaṁ śāstraṁ bhūṣaṇaiḥ kiṁ prayojanam \|\|** |
| **Generosity is the ornament of the hand. Truth is the ornament of the throat.**<br>**Scripture is the ornament of the ear. What is the use of (other) ornaments?** |

| Sankrit word | English Transliteration | English Translation | Telugu Translation |
|---|---|---|---|
| हस्त | hasta | hand | చేయి |
| भूषणं | bh ūṣaṇam | ornament | ఆభరణం |
| दानं | d ānaṁ | giving | దానం |
| सत्यं | satyam | truth | సత్యం |
| कण्ठ | ka ṇṭha | neck/throat | మెడ |
| श्रोत्र | śrotra | ear | చెవి |
| शास्त्रं | śā stram | scripture | శాస్త్రం |
| किं | ki ṁ | what | ఏమి |
| प्रयोजनम् | prayojanam | use | ప్రయోజనం |


Rainbow
Dental Practice
• GAP FREE Check Up & Clean
• $99 Check Up & Clean for Kids below 12 years
02 8021 5285
Open 7days
Dr. Shalini Sunkara
Our Extensive Services
Children's Dental
Cosmetic Dental
Crowns / Veneers
Dentures
Extractions (Wisdom tooth)
Implants
Teeth Whitening
Emergencies
Our advanced techniques and materials can make a real difference.
Bulk Billed Dental*
Upto $1000 over 2 years Under the Child Dental Benefits Schedule
Rainbow Dental Practice
Shop 5 / 7 Murray Rose Avenue
Sydney Olympic Park, NSW – 2127
M: 02 8021 5285, E: info@rainbowdental.com.au
W: www.rainbowdental.com.au

# నూతన జీవిత సభ్యులు

**నూతన జీవిత సభ్యులకు స్వాగతం! సిడ్నీ తెలుగు అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ వారు నూతన జీవత సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ స్వాగతం పలుకుతున్నారు.**

❖

# మీ పలుకు

**వాహిని సంపాదకవర్గం మీ అభిప్రయాలును గౌరవిస్తూ , వాహిని అభివృద్ధి కొరకై మీ సూచనలు సాధ్యమైనంత వరకు అమలు పరచుటకై కృషిచేస్తుంది.**

| | |
|---|---|
| **శ్రీ దివాకర్ల సీతారామ శర్మ 23/3/15**<br><br>**“***Dear SriDevi, My special compliments for the excellent typing work done!* | **జయ రామచంద్ర మూర్తి 2/3/2015**<br><br>**Thanks Sri, For your very prompt ACK's and hard work. You took the responsibility and revived vahini. It is very imp to have a community new letter/a monthly issue like this. We get to know what is happening around. Cover pages are attractive, foreward is very much appropriate for that monthly issue.....** |
| **మధు బైరెడ్డి 3/2/2015**<br>*“The Vahini Feb issue cover page looks good and appropriate. Diwakarla uncle "Dasamaha vidyalu" is really good. He has got immense knowledge. I would like to see more of his contribution to Vahini regularly. Congratulations to all Vahini team and STA EC. Keep up the good work....”* | **విష్ణు మోహన్ రావ్ మనికొండ 2/2/2015**<br>*“దశ మహా విద్యలు : ఈ దశ మహావిద్యల గురించి బహుశః చాలామందికి తెలియక పోవచ్చు. దివాకర్ల గారు చాల చక్కగా విశదంగా అందరికి అర్ధమైయె లాగ రాసారు. నిజంగానే కావ్యకంట వసిష్ట గణపతి మహాముని (నాయన) మన తెలుగు వాడ వటం మనమంతా గర్వించతగ్గ విషయం . అలాగే శ్రీధర స్వామివారు ప్రతిష్టించిన దశ విద్యా దేవతలు మన ఆంధ్ర ప్రదేశ్ ముక్కామలలో ఉండటం మన అందరి అదృష్టం. మనందరికి ఆ దశమహా విద్యల ఆసీర్వాదద్రుష్టం అందుకోవటం అతి సులువు. అంతటి సౌభాగ్యంమన వొక్క ఆంధ్రులకె దక్కింది......” .* |
| **మధు బైరెడ్డి**<br>*“Dear Vahini Team, I would like to congratulate you for the effort you made to revive the Vahini and thank you for accepting my contribution. I am sure there are a lot of Telugu language lovers will come forward to contribute for the future issues. Keep up the good work........”* | |


New Medical Centre
WESTMEAD
DOCTORS
Now OPEN!
Shop 6, Ground Floor,
Coles Westmead
We are open 7 days!
Bulk Billing
Male and Female GPs
Psychologist
Physio
Podiatrist
Dietitian
Specialists
Ph: 9687 4000

